అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యం

- దేశంలో ఎక్కడా లేని పథకాల రాష్ట్రంలో అమలు
- అధికారులు, ఉద్యోగుల కృషితో అభివృద్ధి పథంలో నిర్మల్ జిల్లా
- స్వాతంత్ర్య వేడుకల్లో ఫైనాన్స్ రాష్ట్ర కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



ప్రసంగిస్తున్న సిరిసిల్ల రాజయ్య

నిర్మల్ రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లో 79వ స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట కలెక్టరేట్‌లో మహాత్ముల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం సిరిసిల్ల రాజయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగుల కృషితో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ విజయవంతంగా సాగుతున్నాయని ప్రశంసించారు. అన్నివర్గాలకు అండగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలవుతోందని, ఇప్పటివరకు 4కోట్ల 45లక్షల మంది మహిళలు ఉచితంగా రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. ఉగాది పండుగ నుంచి పేద ప్రజలందరికీ సన్న బియ్యం పథకం అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 19,351 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేశామన్నారు. అలాగే జిల్లాలో 33,615 మందికి కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశామని వివరించారు. సన్న బియ్యం సాగు చేసిన రైతులందరికీ రూ.500 బోనస్ చొప్పున 16కోట్ల 7లక్షలను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. జిల్లాలో ఈ ఏడాది 8,286 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా రజకులు, నాయీ బ్రహ్మణులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 19,36,456 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరిందన్నారు. రైతు రుణమాఫీ కింద జిల్లాలో 72,500 మంది రైతులకు రూ.658 కోట్లను వారి ఖాతాల్లో జమచేశామన్నారు. జిల్లాలో స్త్రీనిధి పథకం కోసం ఇప్పటి వరకు రూ.30 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 16 ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లను ఏర్పాటుచేశామని, సారంగాపూర్‌లోని చించోలి(బి) సమీపంలో మహిళాశక్తి పెట్రోల్ బంక్ నిర్మాణం జరుగుతోందన్నారు.

అట్టహాసంగా స్వాతంత్ర్య వేడుకలు

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌కు అధికారులు పూలమొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండానుఎగురవేశారు. జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేసిన తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకుశంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్నిరంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఫైనాన్స్ కమిషనర్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గతేడాది పదోతరగతిలో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిన పలువురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు రూ.10వేల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. జిల్లా ప్రణాళిక శాఖ, జిల్లాపౌర సమాచార శాఖ ఆధ్వర్యంలో వినూత్నంగా జిల్లాకు సంబంధించి మాసపత్రికను విడుదల చేశారు. విధినిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలుశాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. పలువురు పోలీసులకు సేవా పతకాలను అందజేశారు. పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. కలెక్టరేట్ ఆవరణలో వివిధశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. వేడుకల్లో ఎస్పీ జానకీ షర్మిల, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్‌కుమార్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు



అవార్డు అందుకుంటున్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్



.. డీపీఆర్‌వో విష్ణు



.. నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్



.. సీపీవో జీవరత్నం



..ఎస్పీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వర్ గౌడ్



.. లీడ్ బ్యాంక్ మేనేజర్



.. పోలీస్ సిబ్బంది శ్రీనివాస్



.. కలెక్టర్ సీసీ అతిక్



స్టాళ్లను పరిశీలిస్తున్న రాష్ట్రఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

పల్లెల అభివృద్ధికి కేంద్ర సర్కారు కృషి

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



వడ్డేపల్లిలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

దిలావర్‌పూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ కలలు కన్న పల్లెల ప్రగతికి మోదీ నాయకత్వంలోని కేంద్ర సర్కారు కృషి చేస్తోందని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని బాపూజీ చెప్పిన మాటలను కేంద్ర ప్రభుత్వం ఆచరణలో పెడుతుందన్నారు. పల్లెల అభివృద్ధికి విరివిగా నిధులను ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా గ్రామాల అభివృద్ధికి కేటాయించడం లేదన్నారు. కనీసం పారిశుధ్య కార్మికులకు సరైన సమయంలో వేతనాలిచ్చే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అయిండ్ల నర్సారెడ్డి, మాజీ అధ్యక్షులు శైలేశ్వర్, నాయకులు ముత్యం రెడ్డి, సత్యం చంద్రకాంత్, వీరేష్, మంద మల్లేష్, మధుకర్, ధని నర్సయ్య పాల్గొన్నారు.

మూడో ఆర్థిక శక్తిగా భారత్

నిర్మల్ చైన్‌గేట్: ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా భారత్ అవతరించిందని బీజేఎల్పీనేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ నేతృత్వంలో భారత్ మూడోఆర్థిక శక్తిగా వృద్ధి చెందిందని అన్నారు. అనంతరం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, గాంధీపార్కు, ట్యాంక్ బండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

తిరంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి

జిల్లాకేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొని జెండాఊపి ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని పలు వార్డుల గుండా బైక్ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలున్నారు.

కుంటాలలో కృష్ణాష్టమి వేడుకలు

కుంటాల, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): కుంటాల స్థానిక విజయ సాయి, సృజనా విద్యానిలయంలో శుక్రవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చిన్ని కృష్ణుడి వేషధారణలో అలరించారు. చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాల్లో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



కృష్ణుడి వేశధారణలో చిన్నారులు



రెండు గేట్ల నుంచి దిగువకు వెళ్తున్న నీరు

గడ్డెన్న ప్రాజెక్టు రెండు వరదగేట్ల ఎత్తివేత

- సుద్దవాగులోకి 8వేల క్యూసెక్కుల నీటి విడుదల

భైంసా, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో శుక్రవారం గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి భారీగా వరద వస్తోంది. ఉదయం 1250 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మొదలు కాగా, మధ్యాహ్నం వరకు ఇన్‌ఫ్లో క్రమంగా పెరిగి 15600 క్యూసెక్కులకు చేరుకుంది. గురువారం ప్రాజెక్టు నీటిమట్టం 357.9 మీటర్లు, 1.384 టీఎంసీలు ఉండగా, శుక్రవారం మధ్యాహ్నం సమయానికి నీటిమట్టం 358.5 మీటర్లలు 1.713 టీఎంసీలకు చేరుకుంది. వరద నీటిని అంచనా వేసిన ప్రాజెక్టు అధికారులు ముథోల్ ఎమ్మెల్యే రామరావ్‌పాటిల్ చేతుల మీదుగా పూజలు నిర్వహించి 2వరద గేట్లను ఎత్తి 8వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 358.7మీటర్లు, నీటి నిల్వలు 1.83 టీఎంసీలు ఉండగా, శుక్రవారం మధ్యాహ్నం సమయానికి 358.5 మీటర్ల, నీటి నిల్వలు 1.173 టీఎంసీలకు చేరుకున్నాయి. వరద నీటి చేరికకు అనుకూలంగా ప్రాజెక్టు నుంచి సుద్దవాగులోకి నీటి విడుదల కొనసాగిస్తామని గడ్డెన్న ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు.

సందర్శకుల తాకిడి..

ప్రాజెక్టు రెండు వరద గేట్లను ఎత్తడంతో గడ్డెన్నవాగు ప్రాజెక్టుకు సందర్శకుల తాకిడి మొదలైంది. శుక్రవారం మధ్యాహ్నం ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసిన సమాచారం అందుకున్న భైంసాపట్టణ వాసులతోపాటు సమీప గ్రామాల నుంచి సందర్శకులు భారీగా తరలివచ్చారు.

వాహనాల తనిఖీలు

తానూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హిప్నెల్లి గ్రామ ప్రధాన రహదారిపై శుక్రవారం ఎస్సై షేక్ జుబేర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేశామన్నారు. ప్రజల శాంతిభద్రతలు దృష్టిలో ఉంచుకొని నాకాబందీ కార్యక్రమంలో భాగంగా పలు వాహనాలను తనిఖీ చేశామని, ఈ తనిఖీల్లో 36 ద్విచక్రవాహనాలు, 4కార్లు, 8ఆటోలు తనిఖీ చేసి ఫింగర్‌ప్రింట్ డివైస్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను కూడా తనిఖీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు హన్మండ్లు, గంగారామ్, కానిస్టేబుల్ సాయినాథ్, ఆకాష్ పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లాలో స్వాతంత్ర్య వేడుకలను ప్రజలు, ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు, ఉద్యోగులు ఘనంగా జరుపుకొన్నారు. ఆయా పార్టీ కార్యాలయాల్లో నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

- నిర్మల్ చైన్‌గేట్/ నిర్మల్ రూరల్/ దిలావర్‌పూర్/ కడెం/ లక్ష్మణచాంద/ నర్సాపూర్(జి)/ సారంగాపూర్



జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ జానకీ షర్మిల



జెండాను ఆవిష్కరిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు



దిలావర్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో..



ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర జాతీయ జెండా ఎగురవేస్తున్న దృశ్యం



క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



లక్ష్మణచాందలో మువ్వన్నెల జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ సరిత



సారంగాపూర్‌లో స్వతంత్ర్య దినోత్సవానికి హాజరైన విద్యార్థులు



నర్సాపూర్ (జీ) తహసీల్దార్ కార్యాలయంలో..



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి



జెండాను ఆవిష్కరిస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్



స్వాతంత్ర్య వేడుకలో ఏపీజే అబ్దుల్ కలాం ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



పాలతో అభిషేకం చేస్తున్న దృశ్యం

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

దిలావర్‌పూర్, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం సభ్యులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ పీవీ రమణారెడ్డి మాట్లాడుతూ మరో 6నెలలపాటు పదవీ కాలాన్ని పెంచి రైతులకు సేవచేసే అవకాశం కల్పించారన్నారు. ప్రభుత్వం మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా సంఘ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

మామడ, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొరటికల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 2006-2007 బ్యాచ్‌పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో 1, 2వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్‌లను పంపిణీచేశారు. పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో మరింత కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో 2006-2007 బ్యాచ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఏలేటి చిన్న లింగారెడ్డి, గోవర్ధన్, రమణ, సాగర్, దువేందర్, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురికి 14 రోజుల రిమాండ్

సారంగాపూర్, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ఎనిగంటి సుధాకర్‌గౌడ్ (39) 4రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. ఘర్షణలో మృతిచెందిన సుధాకర్‌పై దాడికి పాల్పడిన కౌట్ల(బీ) గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి ఈ ఘర్షణను ప్రోత్సహించిన సాధు కరుణాకర్‌రెడ్డిలను గురువారం రాత్రి పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. న్యాయాధికారి కేసునమోదైన ముగ్గురిని 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లుగా ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

వాటర్ ఫిల్టర్ అందజేత

కుభీర్, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్సి ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ 100 లీటర్ల సామర్థ్యం గల శుద్ధ జల యంత్రాన్ని పల్సి గ్రామానికి చెందిన యువకుడు పురం శెట్టి రవికుమార్ అందజేశారు.

అంబరాన్నంటిన పంద్రాగస్టు వేడుకలు


ఉట్నూర్‌లో ఎమ్మెల్యే బొజ్జుపటేల్ జెండా వందనం


ఉట్నూర్ ఐటీడీఏ ఆవరణలో త్రివర్ణ పతాకం ఎగరవేస్తున్న ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా


జైనథ్ రెవెన్యూ కార్యాలయం ఎదుట జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న అధికారులు, నాయకులు


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, చిత్రంలో ఎమ్మెల్యే పాయల్


ఇచ్చోడలో జెండా అనంతరం మాట్లాడుతున్న నాయకులు


బోథ్‌లో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


నార్నూర్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం దగ్గర అధికారులు గ్రామస్తులు

ఉట్నూర్, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం పంద్రాగస్టు వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉట్నూర్ పట్టణంలోని వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉదయమే ప్రభాస్‌భేరి నిర్వహించి వీధి వీధిలో తిరుగుతు జాతీయ నాయకుల పేర్లను ఉచ్చరిస్తూ నినాదాలు చేశారు. ఉట్నూర్ ఐటీడీఏలో ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయంలో ఏఎస్పీ కాజల్‌సింగ్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాంప్రసాద్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జుపటేల్, బీఆర్ఎస్ గద్దె పై మండల పార్టీ అధ్యక్షులు పంద్రజైవంత్‌రావు, బీజేపీ గద్దె పై మండల పార్టీ అధ్యక్షులు బింగివెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ గద్దె పై బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్బాల్, ఎంఐఎం గద్దె పై అధ్యక్షులు జాహెద్, జిల్లా రాజ్‌గోండు సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావు, నాయిబ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు ఘర్షకుర్తి వెంకటేశ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

జైనథ్: జైనథ్ ఉమ్మడి మండలంలోని సాత్నాల, బోరజ్ తదితర గ్రామాలతో పాటు మండల కేంద్రమైన జైనథ్‌లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. జైనథ్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఆత్రంనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎ.మహేశ్‌కుమార్, వ్యవసాయ, రైతువేదిక కార్యాలయాల్లో ఏఓ పూజ, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ ఎ.అశోక్‌రెడ్డి, జైనథ్ పీహెచ్‌సీలో డాక్టర్ నైనత, పోలీసు సర్కిల్ కార్యాలయంలో సీఐ సాయినాథ్, జైనథ్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై గౌతం, జైనథ్ ఉన్న పాఠశాలలో హెచ్‌ఎం ఎం.లస్మన్న, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ ఎల్.రాము, కేజీబీవీలో ప్రత్యేక అధికారి వీణాకుమారి, జీపీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి ముజీబ్, వ్యవసాయ సహకార సంఘంలో సీఈఓ జి.గంగన్న, పశువైద్యశాలలో డాక్టర్ వినోద్‌దేశ్‌పాండే, సాత్నాల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జాదవ్‌రామారావ్, సాత్నాల ఎంపీడీఓ కార్యాలయం ఎంపీడీఓవెంకట్‌రాజ్, బోరజ్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి, ఎంపీడీఓ కార్యాలయంలో సీహెచ్ వేణురెడ్డిల జాతీయ పతకాలను ఆవిష్కరించారు.


బజార్‌హత్నూర్ మండలంలోని కురుక్షేత్ర స్కూల్ చిన్నారుల స్టెప్పులు


బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో

అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

● జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల


వాహనతనిఖీలు నిర్వహిస్తున్న రూరల్ ఎస్సై

నిర్మల్ రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో శుక్రవారం సాయంత్రం నాకాబందీ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాన చౌరస్తాలు, రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి, నెంబర్‌ప్లేట్లు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా వాహనపత్రాలు, లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహన చోదకులకు స్పాట్ చలానాలు వేశారు. ఈ సందర్భంగా పోలీసుఅధికారులు, సిబ్బంది వాహన చోదకులకు తెలియజేస్తూ ఎవరైనా ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం అందదని తెలియజేశారు. ఈ అంశాలన్నింటిని గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులు అనుమానాస్పద వాహనాలతో పాటు వ్యక్తులను కూడా పూర్తిగా తనిఖీ చేశారు. ముఖ్యంగా అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు, గంజాయి, నిషేధిత మద్యం, ఇతర నిషేధిత వస్తువులను గుర్తించి అడ్డుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల ద్వారా చట్ట విరుద్ధమైన వస్తువుల రవాణాను సమూలంగా అరికట్టడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ నాకాబందీలో ఇన్స్‌పెక్టర్లు, అన్ని స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తి సంఘంలో చేరండి

కుంటాల, ఆగస్టు, 15 : (ఆంధ్రజ్యోతి) : రైతులు కుంటాల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభిం చబడుతున్న రైతుఉత్పత్తి సంఘంలో 2 వేల రూపాయలు సభ్యత్వ రుసుము చెల్లించి రైతు ఉత్పత్తి సంఘంలో చేరాలని సహకార సంఘం చైర్మన్ సట్ల గజ్జారాం అన్నారు. శుక్రవారం సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీచైర్మన్ జుట్టు అశోక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, స్థానిక నాయకులు రఘు, రాజేశ్వర్, సీఈవో నాగభూషణ్, సిబ్బంది మురళి, తదితరులు ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ముథోల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బోసి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేపీ మండల నాయకులు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తానూర్ మండలంలోని బోసి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమన్నారు. చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలపైన వీరోచితంగా పోరాటం చేసిన వీర వనిత అని పేర్కొన్నారు. విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, నాయ కులు ధర్మపురి సుదర్శన్, తాటివార్, రమేష్, ధర్మపురి శ్రీనివాస్, ఎం. సాయినాథ్, ఒత్తినోళ్ల సాయి, గంగాధర్, కే. శ్రీకాంత్, మోహన్ యాదవ్, లవన్ పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ముప్వన్నెల జెండా రెపరెపలతో మురిసింది. నిర్మల్, భైంసా డివిజన్‌లోని అన్ని మండలాల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, చౌరస్తాలు త్రివర్ణ తేజంతో మెరిసిపోయాయి. పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో ఆహుతుల మదినిండా దేశభక్తి ఉప్పొంగింది. స్వాతంత్ర్య వేడుకలు అన్ని చోట్లా ఘనంగా జరిగాయి. వాడవాడలా జాతీయ పతాకాలు ఎగురవేశారు. పిల్లలు చేతుల్లో జెండాలు పట్టుకుని కేరింతలు కొట్టారు. త్రివర్ణ బ్యాడ్జీలతో ప్రతీ ఒక్కరిలో దేశంపై ప్రేమ ఉప్పొంగింది. అడుగడుగునా జాతీయ భావం ఉప్పొంగింది. జాతీయ గీతం మార్మోగింది.


భైంసాలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్


బాసర శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో స్వాతంత్ర్య వేడుకలు


తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ కమల్ సింగ్


ముథోల్ తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం


పోలీస్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న ఎస్సై షేక్ జుబేర్


కుభీర్‌లో జెండా ఎగురవేస్తున్న ఎంఈవో


భైంసా ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

గోదావరిపై జెండా..

ముథోల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : గోదావరి నదిలో స్థానిక మత్స్యకారులు దేశభక్తి ఉత్సాహంతో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోకేశ్వరం మండలం గొడి సెరా గ్రామానికి చెందిన చెట్టుకింది మోహన్ వృత్తిరీత్యా మత్స్యకారుడు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చెట్టుకింది మోహన్‌తో పాటు మత్స్యకారులు పి. గంగాధర్, ఏ. సాయన్న, పెద్ద సాయిలు, గంగాధర్, టి. సాయన్నలు కలిసి పంచగూడి రేవు వద్ద గోదావరి నదిలో కడపటి వరకు దేశభక్తి జెండాను ఎగురవేయాలని సంకల్పంతో ప్రత్యే కంగా తయారు చేసిన తేలియాడే ప్లాట్‌ఫామ్ (థర్మకోల్ నాటు పడవ లు)పై జెండా ఎగురవేసి సెల్యూట్ చేశారు.


జాతీయ జెండాను ఎగురవేస్తున్న మత్స్యకారులు

శ్రీకాంత్‌చారి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలి

● ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్



శ్రీకాంత్‌చారి చిత్ర పటం వద్ద ఎమ్మెల్యే

భైంసా, ఆగస్టు 15: ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం గాను ప్రాణత్యాగానికి ఒడిగట్టిన తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ప్రభుత్వం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ డిమాండ్ చేశారు.. శుక్రవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చారి చౌరస్తాలో జరిగిన అమరవీరుడు శ్రీకాంత్ చారి జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు శ్రీకాంత్ చారి జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. శ్రీకాంత్ చారి లాంటి త్యాగధనుల మూలంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. శ్రీకాంత్ చారి త్యాగనిరతిని కొనియాడుతూ ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో విశ్వకర్మ సంఘం భైంసా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీరామోజీవార్ గోవింద్ చారి, రాళ్లబండి కిషన్, విశ్వకర్మ హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు వర్ల గంగాధర్ చారి,బీసీ సంఘాల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా ప్రతినిధి సుంకెట పోశెట్టి, బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షులు రావుల రాము, మున్సిపల్ మాజీ చైర్మెన్ గంగాధర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

శుక్రవారం దేవాలయంలో చోరీ

మామడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలోని గల శుక్రవారం దేవుడి ఆలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు వెళ్లి చూడగా హుండీ తాళం పగులగొట్టి నగదును ఎత్తుకెళ్లినట్లు ఆలయ కమిటీ చైర్మన్ జంగిలి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఆలయంలో చోరీ జరగడం ఇది రెండవసారి. అటవీ ప్రాంత సమీపంలో ఆలయం ఉండడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మామడ ఎస్సై అశోక్ తెలిపారు.

స్వచ్ఛంద సేవకుడికి ప్రశంసలు


లక్కాల రజినీకాంత్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ సరిత

లక్ష్మణచాంద, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన స్వచ్ఛంద సేవకుడు లక్కల రజినీకాంత్‌ను తహసీల్దార్ సరిత శుక్రవారం ప్రశంసించారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. రజినీకాంత్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను స్వచ్ఛందంగా వెళ్లి పూడ్చి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాడు. ఈ స్వచ్ఛంద సేవను గుర్తించి ప్రశంసా, సన్మానం ఆయనకు లభించింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి మాట్లాడుతూ... రజినీకాంత్‌ను పలువురు యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీటీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, నాయకులు అడ్వాల రమేష్, ఓస రాజు, ఒడ్నాల రాజేశ్వర్, శెవ్వ రాజేశ్వర్, తదితరులున్నారు.



యాత్రికులతో కాంగ్రెస్ పార్టీ నేతలు

జిల్లా కేంద్రానికి చేరిన రాజీవ్ సద్భావన జ్యోతి యాత్ర

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 34వ రాజీవ్ జ్యోతి సద్భావనా యాత్ర ఆదిలాబాద్ కు చేరుకుంది. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు యాల్లోయంలో యాత్రికులకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రజా సేవాభవన్ లోనే యాత్రికులకు బస, భోజన వసతి ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం క్యాంపు యాల్లోయ ఆవరణలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో యాత్రికులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. రాజీవ్ జ్యోతి యాత్ర చైర్మన్ ఆర్. దొరై ఆధ్వర్యంలో గత 33 ఏళ్లుగా సద్భావనా జ్యోతీ యాత్ర కొనసాగుతుందని యాత్రికులు తెలిపారు. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా జాతీయ సమైక్యత కోసం యాత్ర సందేశమిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎంపీ సోయం బాపూరావు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి లతో పాటు పట్టణ కాంగ్రెస్ శ్రేణులు రాజీవ్ జ్యోతిని దర్శించి ఆదిలాబాద్ నుంచి యాత్రికులకు వీడ్కోలు పలికారు.



ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

విశ్వ విద్యాలయం మంజూరు చేయాలి

నేరడిగొండ , ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం మంజూరు చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్ రాథోడ్ సందీప్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజా సమస్యలపై స్థానిక బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పలు డిమాండ్లపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీఇచ్చినట్లు తెలిపారు.

20న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

ఉట్నూర్, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండల తెలంగాణ రాష్ట్ర పదవి విరమణ పొందిన ఉద్యోగుల అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 20న నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష ప్రధానకార్యదర్శులు షరీఫ్‌ఉద్దీన్,కట్ట లక్ష్మణాచారి తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణ అధికారిగా నందయ్య, పరిశీలకులుగా నారాయణరెడ్డిలు వ్యవహరిస్తారన్నారు.సభ్యులు ప్రతి ఒక్కరు హాజరై నూతన కమిటీ ఎన్నికలకు సహకరించాలన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఎంపీఎస్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడె నూర్ సింగ్, నర్ర నవీన్ యాదవ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని జిల్లా సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక సంఘ నివేదికను చదివి వినిపించగా... సభ్యులు తమ అభిప్రాయాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. బీఎడ్‌తో ఉద్యోగం పొందిన ఎస్‌జీటీ ఉపాధ్యాయలకు పీఎస్‌హెచ్‌ఎం ప్రమోషన్‌లు కల్పించాలని నేతలు పేర్కొన్నారు. జిల్లాకు రెగ్యులర్ విద్యాశాఖ అధికారిని నియమించాలని, విద్య రంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో నేతలు విఠల్ గౌడ్, కనక అభిమాన్, దాసరి బాబన్న, ముజీబ్, సునీల్ కుమార్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్‌జీటీలకు ప్రమోషన్ కల్పించాలి

● పీఆర్‌టీయూ తెలంగాణ అధ్యక్షుడు ఆడే నూర్‌సింగ్

మావల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): బీఎడ్‌తో ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులకు పీఎస్‌హెచ్ ప్రమోషన్ కల్పించాలని ఆర్‌టియు తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, నర్రా నవీన్ యాదవ్‌లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించి మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి. ప్రతి జిల్లాకు రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించాలన్నారు. పీఆర్సీ పెండింగ్ డీఏలను వెంటనే వెల్లడించాలన్నారు. ఈ సమావేశంలో ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విట్టల్ గౌడ్, కనక అభిమాన్, జిల్లా గౌరవ అధ్యక్షుడు దాసరి బాబన్న, జిల్లా కోశాధికారి ముజీబ్, జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ సంతోష్ కుమార్, తాంసి మండలం అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

కూలిన గుడిసె..

సిరికొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బోయవాడ కాలనికి చెందిన సంటి లస్మన్నకు చెందిన పూరిగుడిసె ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి శుక్రవారం తెల్లవారుజామున మట్టిగోడలు నేలమట్టమయ్యాయి. దీంతో అదే ఇంట్లో పడుకున్న సంటి లస్మన్న దంపతులు వెంటనే అప్రమత్తమై నిద్ర నుంచి మేల్కొని బయటకు రావడంతో త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటనలో వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులు ధ్వంసమై 30 వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఉదయం కూలిన గుడిసెను సందర్శించి సుమారు రూ. 15 వేల వరకు ఆస్థి నష్టం జరిగిందని అని తహసీల్దార్ తుకారాం అన్నారు.

ఉట్నూర్ హిందూ ఉత్సవ సమితి నూతన కార్యవర్గం

ఉట్నూర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ హిందు ఉత్సవ సమితి నూతన కమిటీ అధ్యక్షులుగా గూగులవత్ శ్రీరామ్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా సాడిగే రాజేశ్వర్‌లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా పందిరిభీమన్న, జిల్లాపెల్లి లింగన్న, ఉపాధ్యక్షులుగా కాలేరిగం గాధర్, బానోత్‌జితేందర్, బొంతలనాని, జాదవ్‌శ్రీకాంత్, జింకతిరుపతి, ఊరేరవి, సహాయ కార్యదర్శిలుగా నారాసాయి అన్వేష్, పెంట కైలాస్, కాంపెల్లి అనుదీప్, కొడిచెర్ల రాజశేఖర్, మేస్రం పవన్‌కళ్యాణ్‌లు ఎన్నికయ్యారు. త్వరలో జరగనున్న హిందు ఉత్సవాలను విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఏజెన్సీ ప్రాంతంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం

(5వ పేజీ తరువాయి....)

186 ఉప ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి గిరిజనులకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఉండడానికి రాపిడ్ ఫివర్ సర్వే కార్యక్రమాలు ప్రారంభించి 1.66వేల మంది ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాలలో ప్రసవ మరణాలు నిరోధించడానికి 16 నిరీక్షణ గదులను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేశామన్నారు. రూ.45.80 కోట్లతో 229 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు కాగా 24 పనులు పూర్తికాగా 205 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనుల భూములకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరా సౌర గిరిజల వికాసం పతకం ప్రారంభించింది అన్నారు. పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన రైతులకు అటవి హక్కుల చట్టం ద్వారా మొదటి దఫాలో 1.36లక్షల ఎకరాలకు, రెండవ దఫాలో 76వేల 139 ఎకరాలకు హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఖానాపూర్‌ఎమ్మెల్యే బొజ్జుపటేల్ మాట్లాడుతూ త్వరలో జిల్లాలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పర్యటించి గిరిజల సౌర పథకాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న బాలబాలికలకు నాణ్యమైన ఆహారం అందించడానికి సన్నబియ్యం అందించడం జరిగిందన్నారు. అన్ని ప్రాంతాల పాఠశాలలను అభివృద్ధి చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా పాఠశాలలకు బలవంతులు చేశామన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఈఈ జాదవ్‌తానాజి, డీడీ జాదవ్ అంబాజి, ఇన్‌చార్జీ ఏపీఓ జనరల్ దామోదర్‌స్వామి, జిల్లా క్రీడల అధికారి కో రెడ్డి పార్థసారథి, ఏపీఓ పీవీటీజీ మేస్రం మనోహర్, లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వనిత, లోస్‌వెల్లి పీహెచ్‌సీ డాక్టర్ నవతా తదితరులకు ఎమ్మెల్యే, పీఓల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ పట్టణంలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వికాసం పాఠశాలలోని దివ్యాంగులైన విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యం ప్రత్యేకత చాటుకుంది. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉట్నూర్ ఐటీడీఏలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

శ్రీకాంత చారికి ఘన నివాళి

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరుడు శ్రీకాంతచారి చేసిన త్యాగం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. శ్రీకాంత చారి జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆయన విగ్రహానికి నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనకై శ్రీకాంతాచారి తన ప్రాణాపాయ పణంగా పెట్టి తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోశారన్నారు. శ్రీకాంత్ చారి ఆశయ సాధనకు ఎల్లవేళలా ముందుంటామన్నారు. తెలంగాణ అమరులను గుర్తించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. కార్యక్రమంలో నేతలు విజ్జగిరి నారాయణ, సెవ్వ జగదీష్, అలాల్ అజయ్, యాసం నర్సింగ్ రావు, మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

అధిక ధరకు మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : వైన్స్ నుంచి తక్కువ ధరకు మద్యం కొనుక్కుని వచ్చి ఇంట్లో ఎక్కువ ధరకు అమ్ముతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక భుక్తాపూర్‌కు చెందిన అల్లకుంట శివులు ఎక్కువ ధరకు మద్యం అమ్ముతుండగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. అతడి నుంచి రూ.1070 విలువైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

కాపర్ దొంగలించిన ముగ్గురి రిమాండ్

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కాపర్ దొంగలించిన ముగ్గురు వ్యక్తులను రిమాండ్ చేసినట్లు వన్ టౌన్ సీఐ బి. సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీసీఐ వద్ద ఎస్సై రమ్య సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అనుమానస్పదంగా కనిపించిన ముగ్గురిని విచారించగా వారి వద్ద 30 కిలోల రాగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన దేవిదాస్, లాండ సాంగ్వికి చెందిన బి.రాజేశ్వర్, శివాజీపై సుమోటోగా కేసు నమోదు చేసి రిమాండ్ ము తరలించినట్లు పేర్కొన్నారు.

భక్తి శ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మహా గణపతి ఆలయంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కాగా.. వేద పండితుల సూచనల మేరకు పూజలు జరిపారు. మహా గణపతిని ప్రత్యేక పూజలు, హారతులతో కొలిచారు. దీంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

భూదాతకు సన్మానం

భీంపూర్ , ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నిపాని గ్రామానికి చెందిన రైతులు పన్నాల భూమా రెడ్డి, పొన్నాల సంజీవ్ రెడ్డి అనే అన్నదమ్ములు పాఠశాల అదనపు తరగతుల నిర్మాణం కోసం అరవై లక్షల విలువైన భూమిని విరాళంగా అందించగా వారిని శుక్రవారం గ్రామస్థులు, యువకులు సన్మానించారు.

సీఎస్సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

బోథ్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లేబర్ కార్డు ఉన్న వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో రక్త పరీక్ష నిపుణులు రామేశ్వర్, నితీష్, క్యాంపు కోఆర్డినేటర్ సిరజ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడి గుర్తింపు

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఇటీవల ఓ వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడిన ఘటనలో నిందితుడిని సీసీటీవీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించారు. దుశ్చర్యకు పాల్పడి పర్లి వైద్యనాథ్ ట్రైన్ లో పరారైనట్లు గుర్తించారు. ఈమేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ జీవన్ రెడ్డి నిందితుడి అన్వేషణలో భాగంగా పోస్టర్లను విడుదల చేశారు. నిందితుడి ఆచూకీ తెలిపిన వారికి భారీ బహుమతి అందిస్తామని, వారి వివరాలు సైతం గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు డీఎస్పీ నంబర్ 8712659914, వన్ టౌన్ సీఐ నంబర్ 8712659918, టూ టౌన్ సీఐ నంబర్ 8712659920, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నంబర్ 8712659965 కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. నిందితుడి ఎత్తు దాదాపు 5.4 అడుగులు ఉంటుందని, మరాఠీ భాషను మాట్లాడే వ్యక్తిగా గుర్తించామన్నారు. నిందితుడిని పట్టుకోడానికి మహారాష్ట్ర, తెలంగాణలలో ఆరు బృందాలు అన్వేషిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సీఐలు సునీల్ కుమార్, నాగరాజు, రూరల్ ఎస్సై విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : వయవృద్ధుల సంక్షేమం కోసం దశల వారి పోరాటాలు చేస్తామని వయోవృద్ధుల సంఘం జిల్లా అధ్యక్షులు దేవిదాస్ దేశ్ పాండే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వయోవృద్ధుల సంఘం సమైక్య కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధ ఆశ్రమంతోపాటు వారికి కావాల్సిన వైద్య సేవలు కూడా అందిస్తామన్నారు. ప్రతి గ్రామంలో వయోవృద్ధులను కలిసి వారి సమస్యలకు పరిష్కారం లభించేటట్లు చర్యలు చేపడతామన్నారు. దీనికోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వయవృద్ధుల సంఘం నాయకులు లక్ష్మారెడ్డి, రాజన్న, ప్రసాద్, విలాస్ రెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి రూ.20 లక్షల మంజూరు

బోథ్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఆదేశాలు వినబడ్డాయి. ఎంపీ వడ్డీరాజ్ నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు కాగా జిల్లా ఎంపీ జి.నగేష్ ద్వారా మరో 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. నిధుల మంజూరుకి కృషి చేసిన మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మండల పార్టీ కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటిసి సంధ్యారాణి, బిజెపి నాయకులు జివి రమణకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఏది ఏమైనా గ్రామానికి చెందిన నాయకులు పట్టుదలతో నిధులను మంజూరు చేయించి సంఘ భవనం అభివృద్ధి కోసం కృషి చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ నాయకులు నల్ల రాజేశ్వర్ జయంతి సందర్భంగా పట్టణంలోని కేఆర్‌కే కాలనీ లోగల వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు. మాజీమంత్రి జోగురామన్న కార్యక్రమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నల్ల రాజేశ్వర్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళి సమర్పించారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం, నిరుపేదల సంక్షేమం కోసం నల్ల రాజేశ్వర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పేదలకు మంచి చేయాలన్న ఆయన ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో నల్ల వనిత, ఎర సుధీర్, ఉమాకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సామాగ్రి అందజేత

సిరికొండ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్నారై దంపతులు అనంతుల శ్రావణ్, స్నేహాలు మండలంలోని రాంపూర్ (బి) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఆ మంది విద్యార్థులకు శుక్రవారం సుమారు రూ. 18 వేల విలువైన బ్యాగులు, పుస్తకాలు, జామెట్రీ బాక్సులు, ఫ్లాంక్స్ స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఏ అవసరం ఉన్నా తమను సంప్రదించాలని, ఎల్లవేళలా తమ వంతు సహాయం అందిస్తామన్నారు. అలాగే ప్రతిరోజు ప్రతీరోజూ పాఠశాలకు తెలుగు, ఆంగ్ల దినపత్రికలు వేయిస్తానని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారికి సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు వారిని అభినందించారు.

గ్రామ పంచాయతీలకు నిధుల కొరత

● మూలన పడ్డ ట్రాక్టర్లు



మన్నాపూర్‌లో టైర్లు లేక మూలన పడ్డ ట్రాక్టర్

నార్నూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నార్నూర్, గాదిగూడ మండల గ్రామ పంచాయతీలకు నిధుల కొరత కారణంగా గ్రామాల్లో సమస్యలు కుప్పలు కనబడుతున్నాయి. కార్యదర్శులు ఇంతకాలం చిన్న చిన్న ఖర్చులకు జేబుల్లో నుంచి వెచ్చించిన ఇక తమ వల్ల కూడా కాదుంటూ పై అధికారులకు చెబుతున్నారు. ఇక పోతే గ్రామాల్లో వీధి దీపాలు వెలుగకపోయిన, బోరు పని చేయకపోయిన, ట్రాక్టర్లలో డీజిల్ లేకపోయినా చిన్న సమస్యల కళావిశేషం చేద్దామని వ్యాపారులు దగ్గర సామగ్రి ఉద్దెర అడిగిన వారు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. చాలా గ్రామంలో పొద్దున ట్రాక్టర్ చెత్త కోసం తీయ్యడం లేదు. కొన్ని ట్రాక్టర్‌కు మరమ్మత్తు చేయని కారణంగా అవి పంచాయతీ ముందర నిలబడి ఉన్నాయి. గత నెల రోజులకు పైగా అయినా మన్నాపూర్ పంచాయతీ ట్రాక్టర్‌కు టైర్ లు లేవు. ట్రాలి ఎప్పటిదో ఉన్న చెత్తపై చెట్లు పుటుకువస్తున్నాయి. ముందే వర్ష కాలం చెత్త చెదరం ద్వారా వ్యాధుల ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రాంత ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంట చేలలో వర్షం నీరు నిలవొద్దు... అంతర కృషి మరవొద్దు

మండల వ్యవసాయాధికారి గణేష్

భైంసా, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు, తీగలు, చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండాలని, పశువులను చెట్ల కింద ఉంచకూడదని స్పష్టం చేస్తున్నారు. భైంసా మండల వ్యవసాయాధికారి గణేష్ శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటించి భారీ వర్షాల నేపథ్యంలో పంటల రక్షణ కోసం చేపట్టాల్సిన జాగ్రత్త చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట చేలలో వర్షపు నీరు నిలువకుండా ఉండేందుకు గాను తీసుకోవాల్సిన చర్యలపై చైతన్యపరచారు.

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

పంట చేలల్లో వర్షపు నీరు నిల్వకుండా ఉండేందుకు గాను మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి.



భైంసా ప్రాంతంలో పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు

భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో పొలం నుంచి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలి.

ఆరుతడి పంటల్లో ఆఖరి అంతర కృషి తర్వాత రెండు మీటర్లకు ఒక కాలువ వేసుకోని నీటిని బయటకు పంపాలి

ముంపునకు గురయిన వర్షాధార పంటల్లో అంతర కృషి చేసుకోవాలి.

కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు ఆశించకుండా వరి పొలం గట్లపై కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి. ఇప్పటి వరకు వారినారు వేసుకొని స్వల్పకాలిక(120-125రోజులు) వంగడాలను ఎంచుకోవాలి.

అధిక వర్షాలతో పత్తిలో వడలు తెగులు ఆశించవచ్చు. వర్షాలు తగ్గుముఖం పట్టాక వడలు సోకిన మొక్కల మొదళ్లు తడిచేలా 3గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. పంట త్వరగా కోలుకునేందుకు నీటిలో కరిగే ఎరువులైన మల్టీకే(13-0-45) లేదా 10గ్రాముల యూరియాను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు చల్లాలి.

● అధిక వర్షాలతో నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కజొన్న మొక్కలన్నీ ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. వర్షాలు తగ్గిన తర్వాత 5గ్రాముల 19-19-19 లేదా 20గ్రాముల డీఏపీ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



పదవీ కాలం పొడిగింపు పట్ల
పాలకవర్గ సభ్యుల హర్షం

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ, సహకార శాఖ పరిధిలోని పీఏసీఎస్, డీసీసీబీలు, టీజీ క్యాబ్ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు ప్రభుత్వం పొడగిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. పదవీ కాలం పొడగించడాన్ని హర్షిస్తూ తిర్పెల్లిలోని పీఏసీఎస్ కార్యాలయంలో సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫ్లెక్సీలకు పాలకవర్గ సభ్యులు క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన పొడగింపుతో రైతులకు మరింత నాణ్యమైన సేవలను అందిస్తామని పీఏసీఎస్ చైర్మన్ పరమేశ్వర్ తెలిపారు. తమకు ఆరు నెలల పాటు పదవీ కాలాన్ని పొడగించడంతో సీఎంతో పాటు వ్యవసాయ శాఖ మంత్రికి ధన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జరగని జెండా వేడుక

- సిబ్బంది లేక ఎగరని జాతీయ జెండా
- సాత్‌నంబర్ గ్రామంలో ఘటన

ఇచ్చోడ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): సిబ్బంది లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రంలో జెండా ఎగరని ఘటన ఇచ్చోడ మండలంలోని సాత్‌నంబర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. సాత్‌నంబర్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహించే టీచర్ గత రెండేళ్ల క్రితం మృతి చెందగా.. అంగన్‌వాడీ హెల్పర్ కూడా గతంలో మరణించంది. దీంతో అప్పటినుంచి పక్క గ్రామాల అంగన్‌వాడీ టీచర్లకు ఇన్‌చార్జీగా నియమిస్తూ వస్తున్నారు. ఎప్పటిలాగే పక్క గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ ఇన్‌చార్జిగా నియమించారు. కానీ అంగన్‌వాడీ కార్యకర్త చార్జీ తీసుకోకపోవడంతో గ్రామంలోని అంగన్‌వాడీ ముందు జెండా ఎగురవేసేవారు కరువయ్యారు. గ్రామంలోని చిన్నారులు చక్కగా ముస్తాబై ఆశగా వచ్చి చాలాసేపు ఎదురుచూసి వెళ్లారు. ఉన్నతాధికారులు స్పందించి టీచర్‌ను కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.


సాత్‌నంబర్‌లో జెండా వేడుకకు హాజరైన చిన్నారులు

దేశ ముఖచిత్రాన్ని మార్చే
గేమ్ చేంజర్.. తెలంగాణ

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్‌అలీ
- పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాళ్ల ప్రదర్శన
- జిల్లాలో ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు


మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ


జెండాను ఎగురవేస్తున్న షబ్బీర్‌అలీ

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానం మువ్వన్నెల జెండా రెపరెపలతో మురిసింది. సాయుధ దళాల కవాతు నడుమ.. భారత్ మాతాకు జై అనే నినాదాలతో హోరెత్తింది.. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్‌షబ్బీర్‌అలీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, జిల్లా అభివృద్ధిని వివరిస్తూ ఆయన ప్రసంగం సాగింది. ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, ఉత్తమ ప్రతిభకనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో ఆహూతుల మదినిండా దేశభక్తి ఉప్పొంగింది. శుక్రవారం 79వ స్వాతంత్ర్య వేడుకలు జిల్లాలో అన్ని చోట్లా ఘనంగా జరిగాయి. వాడవాడలా జాతీయ పతాకాలు ఎగురవేశారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, చౌరస్తాలు త్రివర్ణ తేజంతో మెరిసిపోయాయి. పిల్లలు చేతుల్లో జెండాలు పట్టుకుని కేరింతలు కొట్టారు. త్రివర్ణ బ్యాడ్జీలతో ప్రతీ ఒక్కరిలో దేశంపై ప్రేమ ఉప్పొంగింది. అడుగడుగున్నా జాతీయ భావం ఉప్పొంగింది. మహనీయులు, వీరుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ గీతం మార్మోగింది. పల్లె, పట్టణం తేడా లేకుండా అన్ని ప్రాంతాలు స్వేచ్ఛా సంబరాలు అంబరాన్నంటాయి.

ఆదిలాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ చేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పంతో ముందుకు ప్రభుత్వం సాగుతున్నట్లు ప్రభుత్వ సలహాదారులు మహ్మద్‌షబ్బీర్‌అలీ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రం అనంతరం ఎటువంటి సౌకర్యాలు లేక పోయినప్పటికి అప్పటి ప్రధానమంత్రి నెహ్రూ తనదైన ఆలోచన విధానంతో దేశాన్ని ముందుకు నడిపించారని అన్నారు. మహాత్మాగాంధీ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్రం అందించారని కొనియాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పతకాలతో ముందుకు సాగుతుందన్నారు. 56వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు లక్ష ఉద్యోగాల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల నిర్మాణంతో విద్యార్థుల భవిష్యత్తు మారనుందని పేర్కొన్నారు. పుల్వామా ఘటనను తిప్పికొట్టేలా ఆపరేషన్ సిందూర్ చేపట్టి దేశసత్తాను చాటిన భారత సైన్యం కీర్తిని కొనియాడారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా పథకం కింద నగదును రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అన్నదాతల సంక్షేమానికి లక్ష 13వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదల చిరకాల ఆకాంక్ష నేరవేర్చామన్నారు.

అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు....

జిల్లాలో 9,093 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 7,134 మార్క్‌అవుట్ చేయబడి 3,486 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించామని, లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో 29.68కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్‌షబ్బీర్‌అలీ అన్నారు. వైద్య ఆరోగ్య రంగానికి విశేష ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 25,051 మంది ఆరోగ్య శ్రీ సేవలను వినియోగించుకోగా 60.89కోట్ల రూపాయలను ప్రభుత్వం వైద్య సేవలను ఖర్చు చేసిందన్నారు. తలమడుగు, బేల పీహెచ్‌సీలను ప్రారంభించడం జరిగిందన్నారు. రిమ్స్‌లో క్రిటికల్ కేర్ భవననిర్మాణం 23కోట్లతో పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్న లక్ష్యంతో విద్యారంగం పై ప్రత్యేక దృష్టి సారించామని, జిల్లా ఉన్నతాధికారులు సైతం పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ సైతం విశేష కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు...

వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాల పై చేసిన నృత్యప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలకు తగ్గట్టుగా విద్యార్థులు ప్రదర్శించిన తీరును పలువురు ప్రశంచారు. దేశభక్తి గీతాలకు తగ్గట్టుగా నృత్య ప్రదర్శనలు నిర్వహించగా తొటి విద్యార్థులు చప్పట్లతో వారిని అభినందించారు. ఆపరేషన్ సిందూర్‌ను వివరిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు చేసిన ప్రదర్శనకు సంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ కళాశాల ఇన్‌చార్జీ ప్రిన్సిపల్ నూరజ్‌కు యాభైవేల రూపాయల నగదును అందించి అభినందించారు. విద్యార్థులకు ప్రశంస పత్రాలు మెమోంటోలను అందించారు. అదే విధంగా ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున ఎనభైవేల రూపాయల చెక్కును అందించారు. బ్యాంకు లింకేజీల ద్వారా మహిళ సంఘాలతో పాటు రైతులకు స్పింక్లర్లను పంపిణీ చేశారు. వివిధ పథకాల కింద రుణాలు పొందిన వారికి చెక్కులు అందించారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు...

ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన 212 మందికి ప్రశంస పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవలందిస్తూ ప్రజలు, ఉన్నతాధికారుల మన్ననలు పొందాలని వారికి సూచించారు. మరోవైపు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల తరపున స్టాళ్లను ఏర్పాటు చేయగా ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాల వివరాలను స్టాళ్లలో అందుబాటులో ఉంచారు. కార్యక్రమ అతిథులు స్టాళ్లను పరిశీలించి అధికారులు, లబ్దిదారుల నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఏజెన్సీ ప్రాంతంలో విద్య, వైద్య రంగాల
అభివృద్ధికి ప్రాధాన్యం

- పంద్రాగస్ట్ వేడుకల్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా
- హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్


జెండాకు వందన చేస్తున్న ఐటీడీఏ పీవో, ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఉట్నూర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల ప్రజల కోసం ఐటీడీఏ ఆధ్వర్యంలో విద్యావైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ ప్రధాన కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 934 ప్రాథమిక పాఠశాలలతో పాటు, 133 ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి గిరిజనవిద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరం బాలుర ఆశ్రమ పాఠశాలలో గిరిజన పోషణ మిత్ర పథకం అమలు చేస్తామన్నారు. ఇప్పటికే బాలికల ఆశ్రమ పాఠశాలలో గిరిజన పోషణ మిత్ర పథకాన్ని అమలు చేసి బాలికలకు వారానికి రెండుసార్లు ఇప్పపువ్వ లడ్డుతో పాటు ఐరన్ పోలిక్ మాత్రలు అందిస్తున్నామన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఏకలవ్య గురుకులం పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆశ్రమ పాఠశాలలో గత విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాలలో 96.44 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,

(తరువాయి 7వ పేజీలో....)


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా

ఉత్తమ సేవలకు
ప్రశంసా పత్రాలు

జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవలకు గాను ప్రశంసాపత్రం, జ్ఞాపికతో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.


శ్రావణ్, సీనియర్ అసిస్టెంట్ | ఎన్.కీర్తి, ప్రిన్సిపాల్ | హిమాశ్రీ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ | ప్రవీణ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం | మనోహర్‌రావు, ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ | సునితాకుమారి, దళిత సంక్షేమ శాఖాధికారి | రాథోడ్‌జైసింగ్, రిమ్స్ డైరెక్టర్ | జేఆర్ చౌహాన్, విద్యుత్ శాఖ ఎస్ఈ


ప్రశంస పత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి


శ్రీనివాస్, ఐటీఐ ప్రిన్సిపల్ ఆదిలాబాద్ | వెంకటరమణ, సీపీఓ ఆదిలాబాద్ | యువరాజ్ మర్మాట్, ఉట్నూర్ అదనపు కలెక్టర్ | శ్రీనివాస్, ఆర్‌టీఓ | రవికుమార్ టూరిజం శాఖ అధికారి | కాజల్‌సింగ్, ఉట్నూర్ ఏఎస్‌పీ | ఎల్.జీవన్‌రెడ్డి, ఆదిలాబాద్ డీఎస్పీ | డాక్టర్ కార్తిక్, రిమ్స్ యురాలజి | రాజలింగు, బీసీ సంక్షేమ శాఖ అధికారి | శ్రీవల్లి, భూగర్భజల శాఖ అధికారి | బసవేశ్వర్, హౌసింగ్ పీడీ, ఆదిలాబాద్ | గణేష్‌జాదవ్, డీఐఈఓ, ఆదిలాబాద్ | రాథోడ్‌విఠల్, ఇరిగేషన్ ఈఈ

పిప్పల్‌కోటిలో
క్షుద్ర పూజల భయం

భీంపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): భీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో రేణుకుంట్ల దమన్నా కుటుంబీకులు శుక్రవారం తన ఇంటి ముందు మధ్యాహ్నం వేల నిమ్మకాయలు, బొమ్మ, మిరపకాయలు వేసి ఉండటం గమనించారు. ఎవరో క్షుద్ర పూజలు చేస్తున్నారని భయాందోళనకు గురయ్యారు. అదే సమయంలో అటుగా పెట్రోలింగ్‌కు వచ్చిన పోలీసులు స్థానికులకు అవగాహన కల్పించారు. మంత్రాలు తంత్రాలు నమ్మవద్దన్నారు. ఈ విషయం చర్చనీయాంశమైంది.


పిప్పల్‌కోటిలో క్షుద్ర పూజలు చేసిన దృశ్యం


త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.ప్రభాకర్ రావు


కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్


జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రభుత్వ కార్యాలయాల్లో
పంద్రాగస్టు వేడుకలు

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : దేశ స్వాతంత్ర వేడుకలను పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని న్యాయస్థాన ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.ప్రభాకర్ రావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలిసుల గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి.. జాతీయ గీతాలాపన చేశారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈమేరకు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.... మహనీయుల పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందని, వారి త్యాగ నిరతిని ప్రతి ఒక్కరు స్మరించుకుంటూ దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

మరోవైపు జిల్లా కేంద్రంలోని ఎస్‌పీ క్యాంపు కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర వేడుకలలో ఎస్‌పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.

జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఎస్‌పీలు పోతారం శ్రీనివాస్, జీవన్ రెడ్డి, హసిబుల్లా, ఇంద్రవర్ధన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో
గిరి విద్యార్థుల సత్తా


విద్యార్థులను శాలువాలతో సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఇంద్రవెల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఇటీవల హన్మకొండలో జరిగిన 11వ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంద్రవెల్లికి చెందిన గిరిజన విద్యార్థులు పలు విభాగాల్లో పతకాలు సాధించి సత్తా చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆజ్మీరా రమ్య 3000మీటర్ల నడక పోటీలో 3వ స్థానం కైవసం చేసుకుని బ్రాంజ్ మెడల్ పొందగా, జనగామలో జరిగిన 4వ రాష్ట్ర స్థాయి జావెలిన్ డే చాంపియన్ షిప్ పోటీల్లో మడావి మల్లేశ్వరీ 3వ స్థానం సంపాదించి బ్రాంజ్ మెడల్‌ను సాధించారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ శ్రీప్రియ ఆధ్వర్యంలో విద్యార్థులను సత్కరించి అభినందించారు.